క్లుప్తంగా

నేటి నుంచి సత్యదేవుని కల్యాణోత్సవాలు

కొయ్యలగూడెం: గవరవరం (వెంకయ్య పాలెం)లో స్వయంభుగా కొలువైన శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి కల్యాణోత్స వాలు బుధవారం నుంచి ప్రారంభం కాను న్నాయి. అయ్యవారు, అమ్మవార్లను వధూవరు లుగా అలంకరణ, 8వ తేదీ రాత్రి స్వామివారి కల్యాణోత్సవం, 9న ఉదయం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతార్చనలు నిర్వ హించనున్నట్టు అర్చకులు వాడపల్లి ప్రభాకర కృష్ణమాచార్యులు పేర్కొన్నారు.

నేడు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

జంగారెడ్డిగూడెం: తాడువాయి గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీ వీరబ్ర హ్మేంద్రస్వామి జీవసమాధి రోజు సందర్భంగా బుధవారం ఆరాధన నిర్వహించనున్నట్టు సంఘ సభ్యులు కొక్కొండ బ్రహ్మం, దాగం వేణుగోపా లచారి, శ్రీపాద నరేష్, కొక్కొండ శ్రీను తెలి పారు. ఉదయం స్వామి వారి సుప్రభాత సేవ నుంచి యజ్ఞం, మహాపూర్ణాహుతి సాయంత్రం 4 గంటలకు భక్తుల మధ్య తాడువాయి వీధుల్లో గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తామని పేర్కొ న్నారు. ఉదయం 11 గంటలకు అన్నసమారా ధన ఉంటుందని తెలిపారు.

22న హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్ర కరపత్రం విడుదల చేసిన దృశ్యం

జంగారెడ్డిగూడెం: ఈనెల 22న హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నట్టు అభయాం జనేయ స్వామి సేవా కార్యక్రమాల సేవకులు తెలిపారు. మంగళవారం గుర్వాయిగూడెం మద్ది క్షేత్రంలో శోభాయాత్ర కరపత్రం విడు దల చేశారు. శ్రీ మద్ది ఆంజనేయ స్వామి సన్నిధి నుంచి బైక్ ర్యాలీ జంగారెడ్డిగూడెం మీదుగా కొత్తపేట ఇందిరా నగర్ కాలనీ వద్ద ఉన్న హనుమాన్ మందిరం వరకు నిర్వహి స్తామని తెలిపారు. శోభాయాత్రలో హిందూ బంధువులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మద్ది ఆలయ ఈఓ ఆర్వీ చందన, ప్రధానార్చకులు, పట్టణ ప్రముఖులు తెలిపారు.

జెట్టికి శుభాకాంక్షలు



గురునాథరావును సత్కరిస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులుగా నియమితులైన జెట్టి గురునాథరావును ఆ పార్టీ మైసన్నగూడెం నాయకులు మంగళవారం శుభాకాంక్షలు తెలి పారు. జంగారెడ్డిగూడెంలో జెట్టి కార్యాలయం లో జెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలు వాతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కురు సుబ్బారావు, వామిశెట్టి నాగేశ్వరరావు, వామిశెట్టి మల్లేశ్వరరావు, మైస న్నగూడెం ఉపసర్పంచి పిల్లి రామకృష్ణ, పార్టీ ప్రెసిడెంట్ పోడుదోలు రమేష్, నాయకులు జుత్తుక ప్రసాద్, వల్లూరి శ్రీకాంత్, ఉండ్రా జువరపు గంగరాజు, పిల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

8న శ్రీగిరిపై కల్యాణోత్సవాలు



పద్మావతి, అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి

పోలవరం రూరల్: పోలవరం మండలం బోడి గూడెం గ్రామంలో స్వయంభూగా శ్రీ గిరి పర్వ తంపై వెలిసిన పద్మావతి, అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహో త్సవాలు ఈ నెల 8న గురువారం నిర్వహించ నున్నట్టు ఆచార్యులు బూరుగు వెంకటేశ్వ రరావు తెలిపారు. నూతన ఆలయంలో లోక కల్యాణార్థం జరిగే ఈ పూజలకు అధిక సం ఖ్యలో భక్తులు హాజరై స్వామి కళ్యాణ మహో త్సవాలు తిలకించాలని కోరారు. భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.

విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు జిల్లా వ్యాప్తం గా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని పీఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ జీవన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాల, కళాశాల పేరుతో ముద్రించిన పుస్తకాలకు రూ.15 వేలు నుంచి రూ.20 వేలు వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి, ఆర్ఐఓ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాలికల భవితకు 'కిశోర వికాసం'

- ఆరోగ్య పరిరక్షణ, సామాజిక అంశాలు, చట్టాలపై అవగాహన
- గ్రామాల్లో కొనసాగుతున్న కార్యక్రమాలు
- వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా రూపకల్పన



కె.బొత్తప్పగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసం బుక్‌లెట్‌ను చూపుతున్న కిశోర బాలికలు

బుట్టాయగూడెం: కౌమార దశ బాలికల అనారోగ్య సమస్యలు, ఇతర ఒడిదుడుకులను ఎదుర్కొనేం దుకు ప్రభుత్వం కిశోర వికాసం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తు న్నారు. బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఇతర శాఖల సమన్వయం చేసుకుని సామాజిక అంశాలతో పాటు విద్య, వైద్యం నైపు ణ్యం, క్రీడలు, చట్టాలు తదితర అంశాలపై అవగా హన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు రూపొం దించారు. ఈ కార్యక్రమాలు మే 2వ తేదీన ప్రారం భం కాగా, జూన్ 10 వరకు కొనసాగుతాయి. పోల వరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాల్లో అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, డీఆర్‌పీ, వీఆర్‌పీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ తదితరలతో కూడిన బృందాలతో గ్రామాల్లో కిశోర్ బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరి శుభ్రత, ఆత్మరక్షణ, బాల్య వివాహాలకు దూరంగా ఉండడం, తదితర విషయాలను వివరిస్తున్నారు.

గ్రామ స్థాయిలో కమిటీ

కిశోర వికాసం కోసం గ్రామ, వార్డు స్థాయిల్లో మహిళా సంరక్షణ కార్యదర్శి కన్వీనర్‌గా ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఇం దులో అంగన్‌వాడీ కార్యకర్త, బహుళార్థ సాధక ఆరోగ్య కార్యకర్త, గుర్తింపు పొందిన కార్యకర్త, సచి వాలయ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లు ముఖ్యపాత్ర పోషి స్తారు. ఈ కమిటీ కౌమార బాలికల వివరాలను సేకరించి బృందాలుగా ఏర్పాటు చేసి వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏర్పాట్లలో మహిళా సంరక్షణ కార్యదర్శి కీలకంగా వ్యవహరిస్తు న్నారు. మిగిలిన నలుగురు సభ్యులు ఈ కార్య క్రమంలో సహకరిస్తారు. మహిళా సంరక్షణ కార్యద ర్శులు లేనిచోట అంగన్‌వాడీ కార్యకర్తలే పర్యవే క్షిస్తారు. పంచాయతీ కార్యదర్శి, స్థానిక పాఠశాల హెచ్ఎం, ఏఎన్ఎంలు అవసరమైతే సహకరిస్తారు.

కౌమార బాలికల గ్రూప్‌లు

14 నుంచి 18 ఏళ్లలోపు ఉన్న బాలికలు, బడి మానేసిన 11 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలను గుర్తించి వారిని గ్రూప్‌లుగా విభజిస్తారు. వారికి ఎంపిక చేసిన అంశాలపై ఆయా ప్రాంతాల్లో బాలికలకు అనువైన సమయంలో గంటపాటు శిక్షణ ఇస్తారు. ఇటీవల బాలికలే లక్ష్యంగా మోసాలు అధికమయ్యాయి. ముఖ్యంగా ప్రేమ పేరుతో కొందరు వారిని వంచ నకు గురిచేస్తున్నారు. మరికొందరు రాజీ పేరుతో బాల్య వివాహాలు చేస్తున్నారు. బాలికలకు ఎదు రయ్యే సమస్యలపై అవగాహన కలిగించి, వారు ఆయా అంశాల్లో సమర్థవంతంగా ఉండేలా శిశుసం క్షేమ శాఖ అధికారులు కృషి చేస్తున్నారు.

పూర్తి స్థాయిలో అవగాహన



బాలికలకు ఎదురయ్యే సమస్యలపై కిశోర వికాసం కార్యక్రమంలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగిస్తున్నాం. ప్రస్తుతం సమాజంలో బాలికలే లక్ష్యంగా మోసాలు పెరిగిపోతున్నాయి. నిర్ణీత ప్రణాళికలతో వారికి అవగాహన కలిగించి, అన్ని అంశాల్లో వారు సమర్థవంతంగా ఉండేలా కృషి చేస్తున్నాం.
– ఏలూరి తులసి, సీడీపీఓ, బుట్టాయగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు

ఆత్మస్థైర్యం పెంపొందిస్తాం



కిశోర వికాసం ద్వారా బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ప్రణాళికలను రూపొందించాం. వేసవి సెలవులు కిశోర బాలిక లకు ఉపయోగపడే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వారికి సామాజిక అంశాలపై చైతన్యవంతులను చేస్తున్నాం. తద్వారా సమాజంలో మార్పునకు శ్రీకారం చుడుతున్నాం.
– ఎస్‌వీ సత్యవతి, సూపర్‌వైజర్, కేఆర్‌పురం సెక్టార్, బుట్టాయగూడెం మండలం

ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం

జంగారెడ్డిగూడెం: స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని అం ధుడు సిరిబత్తుల వెంకటేశ్వరరావు ఇంటి నిర్మాణానికి డాంగే నగర్ పాస్టర్ లింగంగుంట శ్రీనివాసరావు మంగళవారం రూ.3 వేలు సాయం అందజేశారు. దాతకు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక కార్యకర్త నేలప్రోలు ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

జంగారెడ్డిగూడెం: మండలంలోని తిరుమలాపురం గ్రామంలో దాడులు చేసి సారా, 13 మద్యం సీసాలతో మరీదు ధర్మరాజు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కె.శ్రీనుబాబు తెలిపారు. నిం దితుడిని జ్యూడిషయిల్ మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరిచినట్లు తెలిపారు. దాడుల్లో స్పెషల్‌టాస్క్ ఫోర్స్ సీఐ, ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

జంగారెడ్డిగూడెం: స్థానిక ఇందిరానగర్ కాలనీలో చలివేంద్రం వద్ద మంగళవారం వారధి ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత గరిమెళ్ల బాబి, కనుపర్తి రవికు మార్ సహకారంతో మజ్జిగ పంపిణీ చేశామని కౌన్సిలర్ వలవల తాతాజీ తెలిపారు. కార్యక్ర మంలో వలవల మేరీసుశీల, కొత్తపల్లి సురేష్, కం బాల పండు, రెబ్బ రంగమ్మ, ఉండ్రాజవరపు శ్రీను, శ్యామల దంపతులు, మరపట్ల శ్రీను, తీయ్యాల ప్రసన్న, దివార్ సింగ్, మోర్త రామకృ ష్ణ, రాజకుమార్, ఆదిత్య, కనీషక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విద్యార్థులను సత్కరించిన దృశ్యం

జంగారెడ్డిగూడెం: పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకా లను నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జంగారెడ్డి గూడెం అధ్యక్షులు ఎల్లా శ్రీను ఆధ్వర్యంలో అంద జేశారు. మంగళవారం జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన సంఘం నెలవారీ సమావేశంలో శ్రీను తన మాతృమూర్తి సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం కొం తేటి షణ్ముఖరావు, మంత్రిపూడి తిరుమలరావు, తుమ్మలపల్లి బ్రహ్మాజీరావు, చిప్పాడ నరసింహా రావు చేతుల మీదుగా విద్యార్థులకు నగదు బహుమతి, మెమెంటోలు బహూకరించారు. కార్య క్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు సలహాదారులు కంకిపాటి సత్యనారాయణ, వెల్లూరి వెంకట్, పుప్పాల కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ తాడి శ్రీను, యూత్ అధ్యక్షులు శిలరపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు శుభ్రతపై అవగాహన



కొయ్యలగూడెంలో కిశోర వికాస కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: కిషోర వికాసం 2.0 కార్యక్రమం యర్రంపేట గ్రామంలో మంగళవారం ఐసీడీఎస్ పొంగుటూరు సెక్టార్ పరిధి సూపర్‌వైజర్ అంబటి సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కిషోర బాలి కలకు రుతు క్రమం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిశుభ్రత, అపోహలు, ఆరోగ్యం తది తర విషయాలపై అవగాహన కల్పించారు. కిషోర బాలికలు, తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు రాణి రత్నం, మాధవి, కనకదుర్గ మహిళా పోలీస్ స్పం దన తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి సచివాలయం పరిధిలో..

జంగారెడ్డిగూడెం: దేవులపల్లి సచివాలయం పరి ధిలోని అంగన్‌వాడీ, స్థానిక బాలాజీ టౌన్‌షిప్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు రెం డో రోజు మంగళవారం రుతు క్రమం – వ్యక్తిగత పరిశుభ్రత అనే అంశాలపై అవగాహన కల్పిం చామని ఐసీడీఎస్ పీఓ పి.బ్యూలా తెలిపారు. ఏఎన్ ఎం కె.నాగలక్ష్మి నిర్వహించి, రుతు క్రమం సమ యంలో పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, తీసు కోవాల్సిన పోషకాహారంపై వివరించారు. కార్య క్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం విజయలక్ష్మి, జీఎంఎస్‌కే సుస్మిత, అంగన్‌వాడీ కార్యకర్త శిరీష పాల్గొన్నారు.

వాసవీ మాత జయంతి ఉత్సవాలు ప్రారంభం



సామూహిక పూజ చేస్తున్న కన్యలు

కొయ్యలగూడెం: స్థానిక శ్రీ వాసవి కన్యకా పర మేశ్వరి జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనం గా ప్రారంభమయ్యాయి. బుధవారం అమ్మవారి జయంతి ఉత్సవం నిర్వహించనున్నారు. మొదటి రోజు అమ్మవారి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ మీనాక్షి సుందరేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేయడంతోపాటు పూర్ణకుంభంతో గ్రామోత్సవం నిర్వహించారు. ప్రధాన ఆలయాల వద్ద 102 మంది కన్యలు సామూహిక పూజలు, పారాయణ కార్యక్రమాలు చేపట్టారు.

నేడు జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం: శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు బుధవారం నిర్వ హించనున్నట్టు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం పూజలు, అభిషేకాలు, 108 కన్యలతో అమ్మవారికి పల్లకీ సేవ, సాయంత్రం శ్రీ లలితా సహస్రనామ పారాయణం ఉంటుందని పేర్కొన్నారు. కలశము లతో ఊరేగింపులో పాల్గొనే వారు ఉదయం 7 గం టలకు ఆలయానికి చేరుకోవాలని కోరారు. కార్యక్ర మంలో దూబగుంట్ల బాపిరాజు, కర్పూరం జనార్ద న్, గుళ్లపూడి శ్రీనివాసరావు, టీవీబీవీ రామతా రకం, మేడూరి నాగ వెంకట రమణశర్మ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం



వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టిన దృశ్యం

కొయ్యలగూడెం: పరింపూడి పంచాయతీ పరిధిలో తాగునీటి కష్టాలు తీరనున్నాయని సర్పంచ్ ముప్పిడి విజయకుమారి అన్నారు. పెద్దనుయ్యి ప్రాంతంలో అదనపు తాగునీటి నిర్మాణ పనులను మంగళవారం పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి ఆమె ప్రారంభిం చారు. సుమారు 50 ఏళ్ల క్రితం మొట్టమొదటి తాగు నీటి ట్యాంక్ ఈ ప్రాంతంలో ఉండేదని, అది శిథిలం కావడంతో గత 30 సంవత్సరాలుగా పెద్ద నుయ్యి ప్రాంతంగా పిలవబడే చాంబర్ ఆఫ్ కామర్స్ ఏరి యాలో వాటర్ ట్యాంకు లేక ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడేవారని చెప్పారు. జల జీవన మిషన్ పథకం ద్వారా సుమారు రూ.60 లక్షలతో ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కృషి చేసిన పంచాయతీ వార్డు మెంబర్లు రాచూరి మదన్, మలిశెట్టి సావిత్రిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలు సహనంతో మెలగాలి



ధర్మాజీగూడెంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాజశేఖర్, ఎస్సై వెంకన్న

లింగపాలెం: గ్రామాల్లో స్వస్థత, సామరస్య వాతావ రణం నెలకొల్పేలా ప్రతి ఒక్కరూ సహనంతో మెల గాలని సీఐ సీహెచ్ రాజశేఖర్ సూచించారు. లింగ పాలెం మండలం ధర్మాజీగూడెంలో సీఐ సీహెచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిం చారు. సీఐ మాట్లాడుతూ నేరాల నివారణకు గ్రామాల్లో సీసీటీవీ ఏర్పాటు అవసరమన్నారు. పేకాటలు, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక లాపాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుం టారని తెలిపారు. మత్తు పదార్థాల దుర్వినియోగం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెం బర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. సైబర్ మోసాలకు గురైన పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

మాజీ ఎమ్మెల్యే బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు



సమావేశానికి హాజరైన పార్టీ కార్యకర్తలు, నాయకులు

బుట్టాయగూడెం: కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని, వారి అండదండలతోనే పార్టీ అభివృద్ధి పథంలో నడు స్తుందని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం దుద్దుకూరులో వైఎస్సార్ సీపీ బుట్టాయగూడెం మండల కార్యకర్తలు, నాయకు లతో ఆయన మంగళవారం సాయంత్రం విస్తృత స్థాయి ఆత్మీయ సమావేశం పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా బాలరాజు మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుని రాబోయే రోజుల్లో పార్టీ పూర్వ వైభవానికి కలిసి పనిచేద్దామని చెప్పారు. రాబోయే రోజుల్లో జగనన్న పార్టీ కార్యకర్తలకు ప్రథమ అవకాశం కల్పించాలన్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటుందని అన్నారు. దీనికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుం డా ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు. పాలనపై దృష్టి పెట్టకుండా రెడ్‌బుక్ పేరుతో వైఎస్సా ర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, హత్యలు చేస్తూ భయభ్రాంతులను చేసే ప్రయత్నం చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి వెనక్కి వెళ్లిందని, ప్రస్తుత పాలనలో ప్రజల సమస్యలను పక్కన పెట్టి సైకిల్ తొక్కేవాడు మోటర్ సైకిల్ కొనుక్కుంటున్నాడని, మోటర్ సైకిల్ నడిపే వాడు కారు కొంటూ అన్ని విధాలా దోపిడీకి తెరలేపు తున్నారని విమర్శించారు. పార్టీ నాయకులు, కార్య కర్తలకు అండగా ఉంటామని అన్నారు. ప్రస్తుతం గ్రామ, పంచాయతీ స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తు న్నామని, పదవులు పొందిన నాయకులు పార్టీ అభివృ ద్ధికి కృషి చేయాలని కోరారు. పార్టీ నియోజకవర్గ సమ న్వయకర్త రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలకు జగనన్న పూర్తిస్థా యిలో న్యాయం చేస్తారని చెప్పారు. అందుకు తమ వంతు సహకారం కూడా అందరికీ అందిస్తామని తెలి పారు. సమావేశంలో నాయకులు ఆరేటి సత్యనారా యణ, సయ్యద్ బాజీ, జెడ్పీటీసీ మొడియం రామతు లసి, గగ్గులోతు మోహన్‌రావు, తాళ్లూరి ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్టు మెషీన్ల పథకం ఓ కుంభకోణం

వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గురుబ్రహ్మం



చింతలపూడిలో మాట్లాడుతున్న గురుబ్రహ్మం, చిత్రంలో నాయకులు

చింతలపూడి: కుట్టు మెషీన్ల పథకం అవినీతి మయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మాగసాని గురుబ్రహ్మం ఆరోపించారు. వైఎస్సార్ సీపీ మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు ఇంటి వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుట్టు మెషీన్ల పేరుతో బీసీలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని, బహిరంగ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రవ్యా ప్తంగా లక్ష మంది మహిళలకు 50 రోజులు పాటు కుట్టు శిక్షణ ప్రారంభించిందన్నారు. శిక్షణ కాలంలో మహిళలకు రూ.3,000 స్టైఫండ్‌తో పాటు శిక్షణ అనంతరం కుట్టు మెషీన్‌ను ఉచితంగా అందిస్తారని చెప్పి, ఒక్కో బీసీ మహిళలకు రూ.23,000 వెచ్చి స్తున్నట్లు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందని వివరించారు. అయితే కుట్టు మెషీన్ రూ.4,300, స్టైఫండ్ రూ.3000 కలిపి రూ.7,300 పోను మిగిలిన రూ.15,700 ఎవరి జేబులోకి వెళుతుందని ప్రశ్నిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.167 కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. 50 ఏళ్లు నిండిన బీసీ లందరికీ పింఛన్ ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి నాయకులు 11 నెలలు కావస్తున్నా అమలుకు చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ మహిళల కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగం కాకుండా వైఎస్సార్ సీపీ అడ్డుకుంటుందని చెప్పారు. సమావేశంలో పార్టీ మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంక టేశ్వరరావు, మండల సచివాలయ మాజీ కన్వీనర్ చల్లా బత్తుల శ్రీనివాసరావు, బీసీ నాయకులు జోగి హనుమంతరావు, పెనుగొండ శివరామకృష్ణ, బం డారు గోపి, ఉల్లాస నాగార్జున, రవి, గణిజర్ల సర్పం చ్ బొల్లిన వెంకటరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు ఎ.సుబ్బారావు, కాటూరి ఏలియా ఎం ఇమ్మాని యేల్, దోకల రాము, పి.మాధవరెడ్డి, బి.సంజీవ్ కుమార్, పేరుబోయిన సత్యనారాయణ, బుల్లా దాసు తదితరులు పాల్గొన్నారు.

11న ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



బ్యాగ్, పుస్తకాలను ప్రదర్శిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యారంగంలో రాణిస్తున్న ఆర్యవైశ్య విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేయనున్నట్టు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సత్రం అధ్యక్షుడు దివ్వెల జయ ప్రకాష్ (జయబాబు) తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సత్రంలో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి స్టేట్, సీబీ ఎస్ఈ సిలబస్‌లలో చదివిన విద్యార్థులకు, ఇంటర్మీ డియట్, డిగ్రీ తదితర విద్యార్థులకు స్కాలర్‌షి ప్‌లు అందిస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి పూర రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 11న స్థానిక కన్యకాపరమేశ్వరి సత్రంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు చొప్పున ఈ స్కాలర్‌షిప్‌లు, 5, 6, 7 తరగతుల విద్యార్థులకు 100 మందికి స్కూల్ బ్యాగులు, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఉపయోగపడే 1000 నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఆర్యవైశ్య నాయకుడు మద్దుల సత్యకుమార్ మాట్లాడుతూ భవిష్యత్‌లో ఈ స్కాలర్‌షిప్‌లను అన్ని సామాజికవ ర్గాల విద్యార్థులకు అందించనున్నట్టు చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రంలోకి నీరు రాకుండా చర్యలు

సాక్షి స్పందన

ద్వారకాతిరుమల: మండలంలోని ఎం నాగులపల్లిలో అంగ న్‌వాడీ కేంద్రంలోకి వర్షపు నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టి నట్టు ఐసీడీఎస్ సీడీపీఓ బ్యూలా తెలిపారు. సాక్షి దినపత్రి కలో మంగళవారం వర్షపు నీటిలో అంగన్‌వాడీ కేంద్రం శీర్షి కతో ప్రచురితమైన కథనంపై ఆమె స్పందించారు. అంగన్ వాడీ కేంద్రంలోని ఒక గది పల్లంగా ఉండడంతో ఆదివారం కురిసిన వర్షానికి నీరు చేరిందని బ్యూలా తెలిపారు. దానిని వెంటనే శుభ్రపర చి, వేరే గదిలో కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. స్థానిక పెద్దలతో మాట్లాడి నీరు లోపలికి వెళ్లకుండా ఏర్పాటు చేశామని తెలిపారు.

అలంకరణలకు పట్టు చీరల సమర్పణ



పట్టు చీరలను చూపుతున్న ఈఓ

ద్వారకాతిరుమల: బ్రహ్మోత్స వాలు సందర్భంగా శ్రీవారు, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అలంకరణల నిమిత్తం విజయవాడకు చెం దిన రావాడ చిరంజీవి అనే భక్తుడు రూ.2 లక్షలు విలు వైన పట్టు చీరలను మంగళ వారం ఆలయ ఈఓ ఎన్‌వీ సత్యనారాయణ మూర్తికి అందజేశారు. ఆ చీరలను ఈఓ మీడియాకు చూపిం చారు. బ్రహ్మోత్సవాలు జరిగే ప్రతిసారీ స్వామి, అమ్మవార్లకు చిరంజీవి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నారని ఈఓ తెలిపారు.